## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

**9963891967**



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి




### డయల్ 100/112 సేవల మెరుగుదలకు

# ప్రత్యేక శిక్షణ



**నిజామాబాద్ రూరల్: మార్చి, 30 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డయల్ 100 / 112 సేవల పనితీరును మరింత మెరుగుపర్చేందుకు పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య ఐపీఎస్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ నేపథ్యంలో అత్యవసర సేవలలో ఎదురవుతున్న లోపాలను అధిగమించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ నుండి వచ్చిన సాంకేతిక నిపుణులు కమిషనరేట్ పరిధిలోని సీఐలు, ఎస్సైలు, డయల్ 100 / 112 సిబ్బందికి కీలక సూచనలు, మార్గదర్శకాలు అందించారు.

శిక్షణలో భాగంగా డయల్ 100 / 112 కాల్స్‌కు త్వరితగతిన స్పందించి సంఘటనా స్థలానికి సమయానికి చేరుకోవడం, బాధితులకు తక్షణ సహాయం అందించడం అత్యంత ముఖ్యమని సూచించారు. అలాగే కాల్స్ స్వీకరణ, సమాచారాన్ని క్షేత్రస్థాయి సిబ్బందికి చేరవేయడంలో ఎదురవుతున్న


- మిగతా 2లో..


### అక్రమంగా కలప తరలిస్తున్న

# పట్టించుకోరా..!



**బోధన్ ఆర్ సి ప్రజా జ్యోతి**
నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం చెక్‌పోస్ట్ అక్రమ కలప వ్యాపారం కు కొంత మందికి నిలయంగా మారిందని ఆరోపణలు ఉన్నాయి, పోతంగల్లో ఓ వ్యక్తి మాత్రం అక్రమ కలప వ్యాపారం చేయడంలో ఎక్స్పర్ట్ గా నిలవడం జరిగిందని విమర్శలు లేకపోలేదు. రోడ్డు పక్కనే కలప ఉంచడమే కాకుండా తనకున్న ట్రాక్టర్లలో కలప భారీగా తరలిస్తూ కొన్ని వ్యాపారాల్లో ఉపయోగించడమే కాకుండా అదే విధంగా కలప విక్రయాలు చేస్తూ భారీగానే వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్నారని ఇతనికి సంబంధిత శాఖ అధికారులు బాగానే సపోర్టు ఉందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఇతని వద్ద సంబంధిత శాఖ అధికారులు మామూలు భారీగా తీసుకోవడం వలన కలప వ్యాపారం ప్రత్యక్షంగానే


- మిగతా 2లో..


### రోడ్డు ప్రమాదాల

# నివారణే లక్ష్యం

– కామారెడ్డిలో 'అరైవ్ అలైవ్-2026' అవగాహన కార్యక్రమం





3 లో


# పారాక్వాట్ డైక్లోరైడ్ నిషేధంపై అసెంబ్లీలో మద్దతు తెలిపిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి



**నిజామాబాద్ రూరల్ : మార్చి 30 (ప్రజా జ్యోతి):**
మనుషుల ప్రాణాలను బలిగొనే ప్రాణాంతక గడ్డిమందు "పారాక్వాట్ డైక్లోరైడ్"ను నిషేధిస్తూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానం అభినందనీయమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో మంత్రి ప్రవేశపెట్టిన ఈ తీర్మానానికి తాను సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు వెల్లడించారు.

**ప్రాణాంతక ప్రభావం**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి మాట్లాడుతూ, పారాక్వాట్ డైక్లోరైడ్ తక్కువ మోతాదులో తీసుకున్నా ప్రాణాలకు ప్రమాదకరమని తెలిపారు.


- మిగతా 2లో..

## డయల్ 100/112 సేవల మెరుగుదలకు

# ప్రత్యేక శిక్షణ

సాంకేతిక సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలో వివరించారు.
అత్యవసర పరిస్థితుల్లో కాల్ చేసే బాధితులతో సిబ్బంది ఓపికగా, మర్యాదపూర్వకంగా మాట్లాడి పూర్తి వివరాలు సేకరించాలని కమిషనర్ ఆదేశించారు. కంట్రోల్ రూమ్ సిబ్బంది మరియు గస్తీ వాహనాల (బ్లూ కోల్ట్స్, పట్రోల్ కార్లు) మధ్య సమన్వయం పెంపొందించడం ద్వారా నేరాలను సమర్థవంతంగా నియంత్రించవచ్చని నిపుణులు తెలిపారు.
అలాగే డయల్ 100 / 112 కాల్స్ స్థితిగతులను ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) బి. బస్వా రెడ్డి, హైదరాబాద్ నుంచి వచ్చిన చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ రాజీవ్ కృష్ణ, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ హరీష్ కృష్ణ, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, సీటీసీ ఏసీపీలు ప్రకాష్, వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస్, రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, సీసీఆర్బీ ఇన్స్పెక్టర్ అంజయ్యతో పాటు సీఐలు, ఎస్సైలు, పోలీస్ స్టేషన్ రైటర్లు, డయల్ 100 / 112 సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా కలప తరలిస్తున్న

# పట్టించుకోరా..!

పరోక్షంగానే భారీగా చేస్తు ఉన్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతిరోజు కళ్ళ ముందు కలప తరలింపు భారీగా జరుగుతున్నప్పటికీ ఎందుకు దీనిపై అధికారులు స్పందించడం లేదని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఓ వ్యక్తి తోపాటు కొంతమంది ఆయనకు సహకారంగా ఉంటూ, ఇంకా కొంతమంది సైతం, ప్రతిరోజూ మహారాష్ట్ర నుంచి కలపను తీసుకురావటమే కాకుండా చుట్టుపక్కల విలువైన కలపను కూడా ధ్వంసం చేస్తున్నారని ఎక్కడ మంచి కలప దొరికితే చాలు దాన్ని ధ్వంసం చేసి వ్యాపారం చేయడమే వీరి యొక్క వృత్తి అని ప్రజలు అంటున్నారు. వీరిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. అనేక సంవత్సరాల నుంచి ప్రత్యక్షంగానే ఈ వ్యాపారం జరుగుతున్నప్పటికీ అధికారులు మాత్రం కళ్ళు ఉండి చూసుకుంటూ ఊరుకో పోవడం వెనుక అంతరం ఏమిటనే విమర్శలు లేకపోలేదు. అదేవిధంగా మహారాష్ట్రకు చెందినవారు అదేవిధంగా సులేమాన్ ఫారం గ్రామానికి చెందిన కొంతమంది మహారాష్ట్ర నుంచి కలపను అక్రమంగా తరలిస్తూ ఇటుక తయారీ కోసం విక్రయాలు చేస్తున్నారని, ప్రతిరోజు రాత్రి అయిందంటే అక్రమ కలప చెక్ పోస్ట్ నుంచి భారీగా తరలుతుందని అయినప్పటికీ వీటిపై ఎవరు కూడా పట్టించుకోవడంలేదని ప్రజలు మండిపడుతున్నారు.
పక్కనే ఓ ట్రాక్టర్లు భారీగా కలప ఉందని సమంత శాఖ అధికారి ఫారెస్ట్ అధికారి సురేష్ కు ఫోన్ చేయడం జరిగింది. అయితే వారు నాకు నా యొక్క పేరు అడగడం జరిగింది, వారు మళ్లీ నాకు ఫోన్ చేస్తే నేను చూసుకో పోవటం వలన ఫోన్ లిఫ్ట్ చేయలేదు, అదే లొకేషన్లో ఉన్నప్పటికీ, అనంతరం నేను ఫోన్ చేస్తే మీరు ఫోన్ లిఫ్ట్ చేయలేదు లొకేషన్ ఎక్కడో తెలువక వెళ్లిపోవడం జరిగిందని తెలపడం జరిగింది, అక్రమ కలప చేసే వారి విషయంలో సహించేది లేదని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చర్యలు తీసుకుంటామని ఆయన సమాధానం ఇవ్వడం జరిగింది. అక్రమ కలప చేసి వారి విషయంలో ఫారెస్ట్ శాఖ చాలా సీరియస్ గా ఉందని సమాధానం ఇచ్చారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ తో పాటు గుడి కూడా అవసరమే



బోధన్ ఆర్ సి ప్రజా జ్యోతి

గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ తో పాటు శివాలయం కూడా అత్యంత ముఖ్యమని బిజెపి పార్టీ నాయకులు ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ అన్నారు. పొతంగల్ మండలంలోని రామ్ గంగానగర్ గ్రామాన్ని వారు సందర్శించారు అనంతరం అక్కడ గుడి కోసం జరుగుతున్న విషయంలో భాగంగా అక్కడికి వెళ్లి విచారణ చేసి మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
బాన్సువాడ నియోజకవర్గం పొతంగల్ మండలంలోని రామ్ గంగానగర్ గ్రామంలో శివాలయం వద్ద ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణము చేయడం జరుగుతుంది, అట్టి నిర్మాణంలో భాగంగా శివాలయం యొక్క భూమిని గతంలో సర్వే చేసి నిర్ణయించిన దానికి విరుద్ధంగా శివాలయం యొక్క భూమిలో స్కూల్ నిర్మాణం చేపట్టడానికి పూనుకోవడం జరిగింది. గ్రామస్తులు అట్టి దురాక్రమనను గమనించి ఆవేదన వ్యక్తం చేయడంతో హిందూ సంఘాలు, శివాలయ భక్తులు అక్కడకు చేరుకొని నిరసన వ్యక్తం చేయడం జరిగింది. విషయం తెలుసుకున్న బాన్సువాడ నియోజకవర్గ బిజెపి నాయకులు కోనేరు శశాంక్, సీనియర్ నాయకులు ప్రకాష్ పటేల్ , పొతంగల్ మండల నాయకులు కార్యకర్తలు ఆలయం వద్దకు చేరుకొని గ్రామస్తులను హిందూ సంఘాలతో సమాలోచన చేసి మన గ్రామానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ రావడం ఎంతో గొప్ప విషయము అదేవిధంగా మన గ్రామంలో ఉన్న శివాలయము కూడా గ్రామస్తుల జీవితంలో భాగమని తెలియజేస్తూ ఈ యొక్క నిర్మాణాన్ని అందరు పెద్దల సమక్షంలో సమాలోచన చేసి మందిరానికి కేటాయించిన భూమిని వదిలేసి మిగతా భూమిలో స్కూల్ నిర్మాణం చేసుకొని భవిష్యత్తు తరాలకు మంచి విద్యతోపాటు మంచి జీవన విధానాన్ని పెంపొందించుకొంటూ హిందూ దేవాలయాలను పరిరక్షించుకోవడానికి ప్రతి



ఒక్కరూ కృషి చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ హట్కర్ సతీష్ , సోంపూర్ నాయకులు చాకురే గంగాధర్ , భూమి పట్టాదారులు హూన్నా గ్రామపెద్దలు,పలు హిందూ సంఘాలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పారాక్వాట్ డైక్లోరైడ్ నిషేధంపై అసెంబ్లీలో మద్దతు తెలిపిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి

ఇది కేవలం ఆరోగ్యానికే కాకుండా భూమి సారాన్ని కూడా దెబ్బతీసే ప్రమాదకర రసాయనమని వివరించారు.
నిషేధం ఆలస్యంపై ఆవేదన
తాను వైద్య వృత్తిలో ఉన్నప్పుడు ఈ మందు వల్ల అనేకమంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలను ప్రత్యక్షంగా చూసినట్లు గుర్తుచేశారు. ఇలాంటి ప్రాణాంతక గడ్డిమందును ఇప్పటి వరకు నిషేధించకపోవడం బాధాకరమని వ్యాఖ్యానించారు.
కేంద్రం జోక్యం అవసరం
ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి, పారాక్వాట్ డైక్లోరైడ్‌ను దేశవ్యాప్తంగా నిషేధించాలని ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి కోరారు.

## వివాహ రిసెప్షన్‌లో పాల్గొన్న బాజిరెడ్డి గోవర్ధన్, బాజిరెడ్డి జగన్



**నిజామాబాద్ రూరల్: మార్చి, 30 (ప్రజా జ్యోతి)**
సిరికొండ మండల కేంద్రంలోని ఎం.ఎం ఫంక్షన్ హాల్‌లో కొండాపూర్ సొసైటీ వైస్ చైర్మన్ అబ్బాస్ కుమారుడి వివాహ రిసెప్షన్ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, రూరల్ బిఆర్ఎస్ ఇంచార్జి బాజిరెడ్డి జగన్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.
ఈ సందర్భంగా వారు నూతనంగా వివాహ బంధంలోకి అడుగుపెట్టిన అబ్బాస్ కుమారుడికి శుభాకాంక్షలు తెలియజేసి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్ కార్యకర్తలు, బంధుమిత్రులు మరియు స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్ పిడిసిఎల్ కార్యాలయం ముందు ధర్నా

ఆర్మూర్ మార్చి 30 ప్రజాజ్యోతి
ఆర్మూర్ డివిజన్ కార్యాలయం ముందు టీవీఎ ఇ జేఏసీ ఆధ్వర్యంలో ధర్నావిద్యుత్ ఆర్టిసన్, ఔట్‌సోర్సింగ్,పీస్‌రేట్ కార్మికుల పెండింగ్ లో ఉన్న సమస్యలు అన్ని పరిష్కరించాలని డిమాండ్. చేస్తూ ఆర్మూర్ విద్యుత్‌బికార్మికులుసంఘం యొక్క ప్రత్యేక డిమాండ్ టివిఎఇ జేఏసీ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన సమ్మె కార్యాచరణ పిలుపులో భాగంగా ఆర్మూర్ డివిజన్ కార్యాలయంలో ఎన్ పి డి సీ ఎల్ కంపెనీ కన్వీనర్ హెచ్ శ్రీకాంత్, కో చైర్మన్ తలారి తిరుపతి ఆధ్వర్యంలో ధర్నానిర్వహించడం జరిగింది. ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా చైర్మన్ నూత్ పల్లి గంగాధర్, జిల్లా జేఏసీ ఆర్గనైసింగ్ సెక్రటరీ ఎ నరేష్‌ఆర్మూర్ డివిజన్ చైర్మన్ ఆర్ గణేష్ కన్వీనర్ పి సుధీర్, రాజ్ మోహన్ రెడ్డి,ఎం ఎట్టిన్న,ఎల్ రమేష్ పి నర్సయ్య,ఎం అశోక్,సీ హెచ్ సత్యనారాయణ, ఏ మహేందర్,మూల శ్రీనివాస్ పోతులసాయిలు,ఎస్ కే పీర్ బాషా,టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు

## ఓ నిండు ప్రాణానికి సహాయం చేయండి

**కామారెడ్డి (ఆర్ సి) మార్చి 30 (ప్రజాజ్యోతి)**

నిజామాబాద్ జిల్లా సుద్దపల్లి గ్రామానికి చెందిన ఎంబడి రజిత గత కొన్ని రోజులుగా పచ్చ కామెర్ల వ్యాధితో బాధపడుతూ చికిత్స నిమిత్తం హైదరాబాదులో నిమ్స్ ఆసుపత్రిలో అడ్మిట్ చేయడం జరిగింది. వైద్యుల పరీక్ష నిర్వహించి కాలేయ వైఫల్యం జరిగిందని దీనికి వెంటనే ఆపరేషన్ చేయాలని సూచించారు.బాధిత కుటుంబం మెరుగైన వైద్యం కొరకు లక్షల్లో ఖర్చు చేసినప్పటికీ, లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ కొరకు సుమారు 40 లక్షలు అవుతాయని ఆసుపత్రి సిబ్బంది చెప్పడం జరిగింది. రజిత తో పాటు తన అక్క చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయారు. అప్పటినుండి తన పెద్దమ్మ కొడుకు అయినా అన్నయ్య శ్రీధర్ వారి యోగక్షేమాలు చూసుకున్నాడు. రజిత కు తొమ్మిది సంవత్సరాల క్రితం గంగాధర్ తో వివాహం జరిగింది. భర్త గంగాధర్ పెయింటింగ్ వర్క్ చేస్తూ ఆమె కు చికిత్సను చేయిస్తూ వచ్చాడు. కానీ ఆపరేషన్ కి పెద్ద మొత్తంలో డబ్బులు అవసరం కాగా తెలంగాణ సామాజిక, రాజకీయ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ఫౌండేషన్లు వారికి తోచినంత సహాయ సహకారాన్ని బాధితురాలికి అందించి ఆమెకు పునర్జన్మ ప్రసాదిస్తారని వేడుకుంటూ, మీరు చేయదలచిన ఆర్థిక సహాయాన్ని కింద చూపించిన స్కానర్ కి పంపించ వలసిందిగా మనవి. రజిత ఫోన్ పే నెంబర్ :9652160158, గంగాధర్ ఫోన్ పే నెంబర్ :9963504061 మీరు చేసే సహాయం చిన్నదే కావచ్చు కానీ దాని ఖరీదు ఒక నిండు ప్రాణం.



PhonePe
ACCEPTED HERE
Scan & Pay Using PhonePe App
EMBADI GANGADHAR

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

## – కామారెడ్డిలో 'అరైవ్ అలైవ్-2026' అవగాహన కార్యక్రమం






కామారెడ్డి ప్రతినిధి మార్చి 30. (ప్రజాజ్యోతి)

కామారెడ్డి రోడ్డు ప్రమాదాల వల్ల అమూల్యమైన ప్రాణాలు కోల్పోకుండా ఉండాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ప్రారంభించిన "అర్రైవ్ అలైవ్ -2026" కార్యక్రమంలో భాగంగా సోమవారం కామారెడ్డి పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గెలాక్సీ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే వెంబడి ఉన్న దాబాలు, హోటల్స్, పంచర్ షాపుల యజమానులు, ఆటో డ్రైవర్లు మరియు సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల తీవ్రతను తగ్గించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలలో ఒక వారం పాటు ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. మన రాష్ట్రంలో ఏటా హత్యల ద్వారా సుమారు 800 మంది మరణిస్తుండగా, రోడ్డు ప్రమాదాల వల్ల సుమారు 7,500 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత ఆందోళనకరమని పేర్కొన్నారు. ముఖ్యంగా కామారెడ్డి జిల్లాలో గత 2024 సంవత్సరంలో 275 మంది మరణించగా, పోలీసుల ముందస్తు చర్యలు మరియు నిరంతర తనిఖీల వల్ల 2025 నాటికి ఆ సంఖ్య 220కి తగ్గిందని, అంటే ఒకే సంవత్సరంలో 55 మంది ప్రాణాలను కాపాడగలిగామని వివరించారు. ఒక ప్రాణం కోల్పోవడం అంటే ఆ కుటుంబం మొత్తం ఆర్థికంగా, భావోద్వేగంగా కుప్పకూలిపోవడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి డ్రంక్ అండ్ డ్రైవ్ (డిఅండ్ డి) కేసులను కఠినంగా అమలు చేయడం, అతివేగాన్ని (ఓవర్ స్పీడ్) నియంత్రించడం మరియు నిరంతర వాహన తనిఖీలు చేపట్టడం వంటి చర్యలు తీసుకుంటున్నట్లు ఏఎస్పీ వెల్లడించారు. అలాగే, ప్రమాదం జరిగిన తర్వాత మొదటి 5 నుండి 10 నిమిషాలు (గోల్డెన్ అవర్) అత్యంత కీలకమని, ఆ సమయంలో వెంటనే 108 అత్యవసర సేవలకు సమాచారం అందించాలని సూచించారు. కొన్నిసార్లు అంబులెన్స్ రావడానికి సమయం పడితే, ఆ లోపు బాధితుడికి సిపిఆర్ (కార్డియో పల్మనరీ రెసస్కిటేషన్) చేయడం ద్వారా ప్రాణాలను నిలబెట్టవచ్చని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో భాగంగా మెడికల్ ఆఫీసర్లు మరియు నేషనల్ హైవే అథారిటీ అధికారులు సీపీఆర్ ఎలా చేయాలనే అంశంపై లైవ్ డెమో ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారితో కూడా సీపీఆర్ ప్రాక్టీస్ చేయించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రూరల్ సీఐ రామన్, భిక్నూర్ సీఐ సంపత్, దేవునిపల్లి, రాజంపేట, దోమకొండ, మాచారెడ్డి, రామారెడ్డి ఎస్ఐలతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అజాగ్రత్తే ప్రాణాంతకం...

## రోడ్డు భద్రతపై ఎస్. ఐ ఆంజనేయులు హెచ్చరిక

## నాగ్లూర్‌లో 'అరైవ్ అలైవ్-2026' అవగాహన కార్యక్రమం

**గాంధారి, మార్చి 30(ప్రజాజ్యోతి )**

రోడ్డు ప్రమాదాలను తగ్గించాలనే లక్ష్యంతో 'అరైవ్ అలైవ్-2026' కార్యక్రమంలో భాగంగా గాంధారి మండలంలోని నాగ్లూర్ గ్రామంలో సోమవారం యువతకు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధారి ఎస్.ఐ ఆంజనేయులు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ఈ ప్రమాదాలకు ప్రధాన కారణం అజాగ్రత్తేనని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించకపోవడం, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి తప్పిదాల వల్ల అమాయక ప్రాణాలు బలవుతున్నాయని తెలిపారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ప్రతి వాహనదారుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. "మీ ప్రాణం మీ కుటుంబానికి ఎంతో విలువైనది. నిబంధనలు పాటించడం ద్వారా మీతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడవచ్చు" అని తెలిపారు.సురక్షితంగా ప్రయాణించండి -- సురక్షితంగా గమ్యానికి చేరుకోండి' అనే సందేశంతో ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువతతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# పిహెచ్‌సి లో హెచ్‌పివి టీకా కార్యక్రమం



**రామారెడ్డి మార్చ్ 30 (ప్రజా జ్యోతి)**

వైద్య అధికారిపిహెచ్‌సి రామారెడ్డి లో హెచ్పీవీ టీకా కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్ సోమవారం ప్రారంభించారు.ఈ టీకా గర్భాశయ క్యాన్సర్ నుండి రక్షణ కల్పిస్తుంది.14 సంవత్సరాల వయస్సు గల కేశోర బాలికలు ఈ టీకా తప్పనిసరిగా వేయించుకోవాలి.15 సంవత్సరాల వయస్సు దాటిన తర్వాత ఆలస్యం చేయకుండా ముందుగానే టీకా వేయించుకోవడం అవసరం.టీకా గురించి ఉన్న అపోహలను ప్రజలు నమ్మకూడదు. రామారెడ్డి మండలంలోని అర్హత గల ప్రతి బాలిక ఈ టీకాను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్,ఉప సర్పంచ్ నవీన్, మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# రామారెడ్డి తై బజార్ వేలం



**రామారెడ్డి మార్చ్ 30 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి గ్రామంలో టై బజార్ బజార్ ఈనెల 21న నిర్వహించగా సరేనా వేలంపాట రాక వాయిదా వేయడం జరిగింది. తదుపరి ఈనెల 30 సోమవారం వేలంపాట గ్రామపంచాయతీ ఆవరణంలో వేయగా వేలం పై చేయి 117000/-అగల్ దివిటి తిరుపతి చేజిక్కించుకోవడం జరిగింది. ఒక సంవత్సరం పాటు ఈ యొక్క తైబజార్ వేలంపాట గ్రామపంచాయతీ నియమ నిబంధనలతో ముందస్తుగా ప్రకటించి వాటి ప్రకారం అమౌంట్ చెల్లించాల్సిన బాధ్యత ఉంటుంది. ఈ యొక్క కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ అధ్యక్షతన బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ నవీన్, సెక్రెటరీ ప్రశాంత్, ఆయా వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన క్షేత్రంలో మామిడి తోట వేలం....

**నాగిరెడ్డిపేట్,మార్చి30(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండలంలోని మాల్తుమ్మెద ఉద్యానవన క్షేత్రంలోని మామిడి తోటల కాతకు అధికారులు సోమవారం వేలం వేశారు.క్షేత్రంలో 20 ఎకరాల విస్తీర్ణంలో మేలు రకాలకు చెందిన 200 మామిడి చెట్లతో కూడిన తోటలున్నాయి. ప్రస్తుతం ఈ తోటల్లోని మామిడి చెట్లకు బాగా కాత కాసింది.ఉద్యాన క్షేత్ర అధికారి సంతోషి రాణి అధ్యక్షతన అధికారులు వేలం వేయగా,ఈ వేలంలో 25 మంది వ్యాపారులు పా ల్గొన్నారు. ఉద్యానవన క్షేత్రంలోని మామిడి తోటను గోపాల్ పెట్ గ్రామానికి చెందిన మచ్చేందర్ గౌడ్ 1 లక్ష 01 వేలకు వేలం పాటకు మామిడి తోటను కైవసం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త రేవంత్,విత్తనోత్పత్తి క్షేత్ర ఏఈవో శ్యాశీసుందర్ రెడ్డి పాల్గొన్నారు..



# యూరియా కోసం రైతుల పడగాపులు...

### ఆన్లైన్ బుకింగ్ ఉన్నా సరుకు దక్కడం లేదు





**గాంధారి, మార్చి 30 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలో యూరియా కోసం రైతులు పడగాపులు కాస్తున్నారు. దుకాణాల వద్ద ఉదయం నుంచే గుమికూడిన రైతులు గంటల తరబడి క్యూలలో నిలబడి తమ వంతు కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. కొందరు మెట్లు, దుకాణాల ఎదుట కూర్చొని యూరియా కోసం నిరీక్షిస్తున్న దృశ్యాలు కనిపించాయి. ఆన్లైన్ బుకింగ్ వ్యవస్థ అమల్లో ఉన్నప్పటికీ రైతులకు సమయానికి యూరియా అందడం లేదు. యాప్‌లో బుకింగ్ చేయడంలో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని, బుక్ చేసినప్పటికీ సరుకు ఇవ్వడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో రైతులు దుకాణాల వద్దే కాపులు కాస్తున్నారు. ఫోటోలో కనిపించినట్లుగా, ఒక రైతు తన మొబైల్‌లో యూరియా ఆన్లైన్ బుకింగ్ వివరాలను చూపిస్తూ, బుకింగ్ కన్ఫర్మ్ అయినప్పటికీ దుకాణంలో యూరియా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. "ఆన్లైన్‌లో బుక్ చేసుకున్నా సరుకు ఇవ్వడం లేదు... మళ్లీ మళ్లీ రావాల్సి వస్తోంది" అని వాపోయాడు. దీంతో ఆన్లైన్ వ్యవస్థపై రైతుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. డీలర్లు సరైన విధంగా పంపిణీ చేయకపోవడం, పారదర్శకత లేకపోవడం వల్ల అర్హులైన రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తున్నారు. దుకాణాల వద్ద పడిగాపులు పరిస్థితులు నెలకొనడం ఆందోళన కలిగిస్తోంది. ఈ విషయంపై ప్రజాజ్యోతి వివరణ కోరగా, మండల వ్యవసాయ అధికారి రాజా లింగం స్పందిస్తూ, "ఆన్లైన్‌లో యూరియా బుక్ చేసినప్పటికీ ఇవ్వకపోతే రైతులు వెంటనే ఫిర్యాదు చేయాలి. అటువంటి డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని స్పష్టం చేశారు. అయితే అధికారుల హామీలు ఉన్నప్పటికీ పరిస్థితి మారలేదని రైతులు అంటున్నారు. వెంటనే చర్యలు తీసుకుని యూరియా సరఫరాను సక్రమంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## రాజంపేటలో అంబులెన్సుల తనిఖీ






**రాజంపేట మార్చి 30 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల కేంద్రంలో అంబులెన్సు సేవలను అధికారులు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా నిర్వాహకుడు తిరుపతి, కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్ జిల్లాల ఉమ్మడి కార్యక్రమ నిర్వహణాధికారి జనార్ధన్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించారు. అంబులెన్సుల్లో ఉన్న వైద్య పరికరాలను అధికారులు నిశితంగా పరిశీలించారు. సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రమాద బాధితులు మరియు అత్యవసర రోగులకు వేగవంతమైన, మెరుగైన సేవలు అందించి సకాలంలో ఆసుపత్రులకు తరలించాలని సూచించారు. ఈ తనిఖీలో వైద్య సాంకేతిక నిపుణుడు ప్రభాకర్, పైలెట్ ప్రశాంత్ పాల్గొన్నారు.

# కాయితీ తాండ డ్రైనేజీల్లో ప్లాస్టిక్ చెత్త కుప్పలు...

### పగలే వెలుగుతున్న వీధిదీపాలు







**గాంధారి, మార్చి 30 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని కాయతీ తాండ గ్రామపంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా తలెత్తాయి. గ్రామంలోని డ్రైనేజీల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ చెత్తను తొలగించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీల్లో నిల్వ ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాల కారణంగా దుర్వాసన వ్యాపించడంతో పాటు దోమలు విపరీతంగా పెరిగి, ప్రజలు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి నెలకొంటోందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు విమర్శిస్తున్నారు. ఇదిలా ఉండగా, గ్రామంలో వీధి దీపాలు పగలే వెలుగుతుండడం మరో సమస్యగా మారింది. అవసరం లేకుండా విద్యుత్ వృథా అవుతున్నప్పటికీ, అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదనంగా, గత 15 రోజులుగా ట్రాక్టర్‌లో నింపిన చెత్తను సేకరించి తీసుకెళ్లకపోవడంతో గ్రామంలో చెత్త పేరుకుపోయి దుర్వాసన వ్యాపిస్తోందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీలను శుభ్రపరచి ప్లాస్టిక్ చెత్తను తొలగించడంతో పాటు వీధి దీపాల సమస్యను తక్షణమే పరిష్కరించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## ఎమ్మెల్యే మదన్ మోహన్ చొరవతో గుడివెనుక తండాలో నీటి సమస్యకు పరిష్కారం



**గాంధారి, మార్చి 30 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని గుడివెనుక తండాలో చాలా కాలంగా కొనసాగుతున్న తాగునీటి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. గ్రామంలో మోటార్ ఏర్పాటు చేయడంతో తాగునీరు సకాలంలో అందుబాటులోకి వచ్చింది. ఈ పనులు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ చొరవతో చేపట్టినట్లు గ్రామస్తులు తెలిపారు. మోటార్ ఏర్పాటు అనంతరం నీటి సరఫరా ప్రారంభమవడంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు తాగునీటి కోసం ఇబ్బందులు పడిన ప్రజలకు ఈ చర్య ఉపశమనం కలిగించిందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పద్మాజీ వాడిలో తైబజార్ వేలం

### -4 గురు అభ్యర్థులు బారిలో

### -64,100 కు దక్కించుకున్న మామిళ్ళ పెద్ద సాయిలు

**సదాశివనగర్, మార్చి 30(ప్రజా జ్యోతి)**

మండలంలోని పద్మాజీ వాడి గ్రామంలో సోమవారం తైబజార్ వేలం నిర్వహించారు. ఈ వేలంపాటలో నలుగురు అభ్యర్థులు భారీలో నిలిచారు. ఒక్కొక్కరు 5000 చొప్పున డిపాజిట్ చేసి తైబజార్ వేలంలో పాల్గొన్నట్లు సర్పంచ్ గ్రామ కార్యదర్శి తెలిపారు. తైబజార్ వేలంలో ఏనుగు హనుమంత్ రెడ్డి. నరసాపురం రాజయ్య. పెద్దపురి విటల్. మామిండ్ల పెద్ద సాయిలు. వేలంపాటలో పాల్గొన్నారు. తైబజార్ వేలంపాటను మామిండ్ల పెద్ద సాయిలు. 64,100 రూపాయలకు ఆయన కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లోకోటి సుబ్బారావు. ఉపసర్పంచ్ నల్లవెల్లి రాజశేఖర్ రెడ్డి. కార్యదర్శి ప్రశాంత్. పాలకవర్గం సభ్యులు గ్రామ ప్రజలు యువత తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు

**నాగిరెడ్డిపేట్,మార్చి30(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండలంలో బొల్లారం గ్రామా శివారులో పోలీసుల విధి నిర్వహణకు ఆటంకం కలిగించి,దుర్భాషలాడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. బొల్లారం గ్రామా శివారులోని ఇసుక ట్రాక్టర్ నిలిపి అనుమతి పత్రాలు చూపించుమని కోరితే పోలీస్ సిబ్బంధిపై దురుసుగా ప్రవర్తించి,దుర్భాషలాడి విధులకు ఆటంకం కలిగించడంతో పర్మల్ల గ్రామానికి చెందిన సాయిలుపై కేసు నమోదు చేసిన ట్లు ఎస్సై తెలిపారు.

# మాతృ శక్తి దుర్గావాహిని సేవా కార్యక్రమం

**రామారెడ్డి మార్చ్ 30 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి ప్రఖండ ఆధ్వర్యంలో శ్రీ శివ పార్వతుల కళ్యాణ మహోత్సవ సందర్భంగా రామోత్సవ కార్యక్రమం శ్రీ సీతారాముల,శ్రీ శివ పార్వతుల ఆలయంలో నిర్వహించడం జరిగింది.ఇట్టి రామోత్సవ కార్యక్రమంలో అధ్యక్షత వహించిన భూపతి శ్రీనివాస్ విశ్వహిందూ పరిషత్ రామారెడ్డి ప్రఖండ ఉపాధ్యక్షులు, ముఖ్య అతిథి అమ్ముల శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ కామారెడ్డి జిల్లా కోశాధ్యక్షులు, అతిథి గ్రామ ప్రథమ పౌరుడు,
గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఆలయ చైర్మన్ రంగు రవీందర్ గౌడ్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు కుశలోల్ల రమేష్, గ్రామ ఉపసర్పంచ్ హనుమయోల నవీన్, దండబోయిన గంగాధర్, విశ్వహిందూ పరిషత్ కామారెడ్డి జిల్లా సహకార దర్శి, బోల్గని శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ కామారెడ్డి జిల్లా సత్సంగ్ ప్రముక్, కడెం సాయి కుమార్, బజరంగ్ దళ్ కామారెడ్డి జిల్లా సహ సంయోజక్, వడ్ల విశ్వ కళ్యాణ్ , సుప్పని పుష్పలత, మాతృశక్తి కామారెడ్డి జిల్లా సహ సంయోజక, మట్టే భవాని, దుర్గా వాహిని జిల్లా సహ సంయోజిక, దండబోయిన దీపిక మాతృశక్తి రామారెడ్డి ప్రఖండ సహ సంయోజిక, బచ్చుబోయిన స్వప్న, విశ్వహిందూ పరిషత్ రామారెడ్డి గ్రామ సహ సంయోజిక,



బచ్చుబోయిన స్పందన, దుర్గ వాహిని రామారెడ్డి ప్రఖండ సహ సంయోజిక,కడెం నిఖిల్, బజరంగ్ దళ్ రామారెడ్డి గ్రామ సహ సంయోజక్, మాతృమూర్తులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొనడం జరిగింది.

# అలరించిన కుస్తీ పోటీలు



**నాగిరెడ్డిపేట్,మార్చి30(ప్రజాజ్యోతి):**
శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నాగిరెడ్డిపేట్ మండలంలోని జలాల్ పూర్ గ్రామంలో కుస్తీ పోటీలను నిర్వహించారు.మత్తడి పోచమ్మ ఉత్సవాల సందర్భంగా గ్రామంలో మల్లయోధులతో కుస్తీ పోటీలు ఏర్పాటు చేసినట్లు గ్రామా సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఈ పోటీల్లో పాల్గొనేందుకు వివిధ ప్రాంతాలనుంచి రాగ మహారాష్ట్ర నుంచి 6 మంది మల్లయోధులు గ్రామానికి వచ్చి కుస్తీపోటీల్లో పాల్గొన్నారు.ముఖ్యంగా ఒక పురుషుడు మరియు మహిళ మధ్య జరిగిన కుస్తీ పోటీ అత్యంత ఆసక్తికరంగా సాగింది, ప్రేక్షకులను విశేషంగా అలరించింది.మహారాష్ట్ర నుంచి వచ్చిన మహిళాదేవి ఈ పోటీలో పాల్గొని విజయం సాధించగా,2తులాల వెండి కడెం పోటీల్లో మహారాష్ట్రలోని లాతూరుకు చెందిన అభిజిత్ విజయం సాధించి కడెంను కైవసం చేసుకున్నారు.ఈ పోటీలను వీక్షించడానికి చుట్టూ పక్కల ప్రాంతాలనుంచి ప్రజలు భారీ సంఖ్యలో కేరింతలు కొట్టారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# సబ్ జూనియర్ నేషనల్‌కు స్టీవెన్ హాకీ ఎంపిక



**కామారెడ్డి రూరల్ మార్చి 30 ప్రజా జ్యోతి**
గర్గుల్ గ్రామానికి చెందిన యువ క్రీడాకారుడు స్టీవెన్ హాకీ ఇండియా నిర్వహించే సబ్ జూనియర్ నేషనల్ క్రీడలకు ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. ఈ ప్రతిష్టాత్మక పోటీలు ఏప్రిల్ 1, 2026 నుండి ఏప్రిల్ 12, 2026 వరకు బీహార్ రాష్ట్రంలోని రాజ్గిరిలో జరుగనున్నాయి.తన ప్రతిభతో రాష్ట్ర స్థాయిలో మెప్పించి జాతీయ స్థాయికి చేరుకున్న స్టీవెన్ విజయంపై గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కష్టపడి సాధించిన ఈ విజయంతో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని పలువురు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఒ ఎంఈఓ ఎల్లయ్య మాట్లాడుతూ, స్టీవెన్ కృషి, పట్టుదల వల్లే ఈ అవకాశాన్ని అందుకున్నాడని పేర్కొన్నారు. పీడీ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, భవిష్యత్తులో దేశానికి ప్రాతినిధ్యం వహించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.



గ్రామ సర్పంచ్ చింతల దివ్య, నాయకుడు చింతల రవితేజ గౌడ్ మాట్లాడుతూ, స్టీవెన్ విజయం గ్రామానికి గౌరవాన్ని తీసుకొచ్చిందని, అతనికి అన్ని విధాలా సహకారం అందిస్తామని తెలిపారు. స్టీవెన్ హాకీ నేషనల్ పోటీల్లో రాణించి మరిన్ని విజయాలు సాధించాలని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## స్కూల్ తాండ ప్రాంతంలో రోడ్డు ప్రమాదం

### – ఇద్దరికి తీవ్ర గాయాలు

**రామారెడ్డి మార్చ్ 30 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండలం స్కూల్ తండా తుంపల్లి రోడ్డు అడవి ప్రాంతంలో లారీ బైకు ఢీకొన్న సంఘటనలో కేతవతూ భికాను (24) అనే వ్యక్తికి తీవ్ర గాయాలతో కుడికాలు విరిగింది.మాలోతు మహేష్ (19)కు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.సకాలంలో సంఘటన స్థలానికి చేరుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది, గాయపడిన వారిని కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.108 అంబులెన్స్ సిబ్బంది ఈయంటి మేతుకు నరేష్, పైలట్ ముదం ప్రణిత్ కుమార్ లకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలుతెలియజేశారు.



# రాఘవపూర్ అంగన్వాడి కేంద్రంపై సర్పంచ్ ఆకస్మిక తనిఖీ

## సమయపాలన, పిల్లల భద్రత, పోషకాహారంపై ఆదేశాలు

కామారెడ్డి రూరల్ మార్చి 30 ప్రజా జ్యోతి
కామారెడ్డి మండలం రాఘవపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనిల ఆకస్మికంగా తనిఖీ చేసి కేంద్రంలోని కార్యకలాపాలను సమగ్రంగా పరిశీలించారు. చిన్నారుల సంక్షేమం, ఆరోగ్యం, విద్యాభివృద్ధి దృష్ట్యా అంగన్వాడి కేంద్రాల ప్రాముఖ్యత ఎంతో ఉందని పేర్కొంటూ, కేంద్రంలో అమలవుతున్న విధానాలపై సర్పంచ్ వివరాలు తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు మరియు సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా సమయపాలనను ఖచ్చితంగా పాటించాలని, కేంద్రం సమయానికి ప్రారంభించి సమయానికి ముగించాలని ఆదేశించారు. చిన్నారులను ఇంటి నుండి అంగన్వాడి కేంద్రానికి సురక్షితంగా తీసుకురావడం, తిరిగి స్కూల్ నుండి ఇంటికి పంపే సమయంలో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పిల్లల రాకపోకల సమయంలో ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా ఉండాలని స్పష్టం చేశారు.
అదేవిధంగా పిల్లలకు అందించే ఆహారంపై కూడా ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం పోషకాహారాన్ని సమయానికి అందించాలని, ఆహారం నాణ్యతతో పాటు శుభ్రతను కచ్చితంగా పాటించాలని చెప్పారు. పిల్లల ఆరోగ్య స్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన వైద్య సేవలు అందేలా చూడాలని సూచించారు.
కేంద్రంలో హాజరు పట్టికలు, ఆహార పంపిణీ రికార్డులు, పిల్లల వివరాలు తదితర రికార్డులను సర్పంచ్ పరిశీలించి సిబ్బందికి తగిన మార్గదర్శకాలు ఇచ్చారు. కేంద్ర పరిసరాల పరిశుభ్రత, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్ల నిర్వహణపై కూడా దృష్టి సారించాలని చెప్పారు.ఇక గ్రామంలో జనాభా లెక్కల సేకరణ కార్యక్రమం కూడా చేపట్టబడింది. ప్రతి ఇంటికి నంబర్లు కేటాయించే



కార్యక్రమాన్ని గ్రామంలో వేగంగా నిర్వహిస్తూ, జనాభా గణాంకాలను సక్రమంగా నమోదు చేయాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా చేయవచ్చని పేర్కొన్నారు.గ్రామాభివృద్ధి, పిల్లల సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణలో అంగన్వాడి కేంద్రాల పాత్ర కీలకమని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామ ప్రజలు కూడా అంగన్వాడి కేంద్ర కార్యకలాపాలకు సహకరించాలని కోరారు.



ఈ తనిఖీ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌తో పాటు గ్రామ కార్యదర్శి, అంగన్వాడి టీచర్లు, సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు నిర్వహిస్తూ గ్రామంలోని సేవల నాణ్యతను మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటామని సర్పంచ్ తెలిపారు.

## మద్నూర్ సంతలో సెల్ ఫోన్ల అపహరణ

**బిచ్కుంద మార్చి 30 ( ప్రజాజ్యోతి ):**
మద్నూర్ మండల కేంద్రంలో సోమవారం జరిగిన సంతలో గుర్తు తెలియని దుండగులు సెల్ ఫోన్లు అపహరించారు. దీంతో ప్రజలు లబోదిబోమంటున్నారు. కూరగాయలు కొందమని వస్తే మా జేబులకు చిల్లులు పెట్టి ఫోన్లు ఎత్తుకెళ్లిపోతున్నారని జనాలు వాపోతున్నారు. సెల్ ఫోన్ల దొంగతనం ఇప్పటిది కాదని, ఇంతకు ముంకు కూడా ఇదే తంతు ఉండేదని ప్రజలు తమ గోడు వెల్లబోసుకుంటున్నారు. ప్రస్తుతం సెల్ ఫోన్ లేకపోతే ఏ పనీ కావట్లేదని, ప్రతిదీ మొబైల్ తోనే ముడిపడి ఉందని అంటున్నారు.
ముఖ్యంగా ఆర్థిక లావాదేవీలు యూపీఐ ద్వారా పేమెంట్స్ ఎక్కువగా జరుగుతున్నాయని, ఉన్న డబ్బులంతా అకౌంట్లలోనే ఉన్నాయని అంటున్నారు. జేబుల్లో ఎవరిదగ్గరా చిల్లిగవ్వకూడా కనిపించడం లేదని చెబుతున్నారు. ఇదే అదునుగా భావించిన దుండగులు మొబైల్ చోరీలకు పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో బాధితులు ఫిర్యాదు చేశారు. వెంటనే దుండగులను పట్టుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృత్తం కాకుండా పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



## జిల్లాలో ఒకే రోజు 73 మందికి కోర్టు శిక్షలు: 8 మందికి జైలు, 86,100/- జరిమానా విధింపు

### - జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర,

జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడమే లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం నిర్వహిస్తున్న డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 73 మందికి న్యాయస్థానం భారీ జరిమానాలతో పాటు జైలు శిక్షలు విధించింది. ఇందులో 8 మందికి ఒక రోజు జైలు శిక్ష పడగా, అందరికీ కలిపి మొత్తం రూ. 86,100 జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, వెల్లడించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. "ప్రమాదాలు విధి కాదు -- మన నిర్లక్ష్య ఫలితమే" అని స్పష్టం చేశారు. ఇంటి పెద్ద రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని, ఒక్కరి నిర్లక్ష్యం వల్ల ఆ కుటుంబం ఆర్థికంగా, మానసికంగా తీవ్రంగా నష్టపోతుందని ఎస్పి తెలిపారు. "ప్రమాదం ముందస్తుగా చెప్పి రాదు" అనే విషయాన్ని గుర్తుంచుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వాహనాలు నడపాలని సూచించారు.





మద్యం మత్తులో స్టీరింగ్ పట్టడం అంటే ప్రాణాలతో చెలగాటం ఆడటమేనని, క్షణికానందం కోసం చేసే తప్పు కుటుంబాలను చీకటిలోకి నెడుతుందని హెచ్చరించారు. మీ కుటుంబ క్షేమం కోసమైనా మద్యం సేవించి వాహనం నడపవద్దని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ ప్రజలకు పిలుపునిచ్చారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి మాజీ మంత్రికి ఆహ్వానం

**కామారెడ్డి రూరల్, మార్చి 30 (ప్రజా జ్యోతి):**
ఇందిరమ్మ పథకం ద్వారా మంజూరైన ఇంటి గృహప్రవేశం సందర్భంగా గ్రామంలో ఆనందోత్సాహ వాతావరణం నెలకొంది. ఇందిరమ్మ కమిటీ సభ్యునికి ప్రభుత్వం ఇల్లు సాంక్షన్ చేయగా, ఏప్రిల్ 2న గృహప్రవేశ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ శాఖ మాజీ మంత్రిని గృహప్రవేశ కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది. ఈ ఆహ్వానం కార్యక్రమంలో స్థానిక నాయకులు మరియు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ కమిటీ సభ్యుడు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుదర్శన్ రావు చెట్టుకురి అశోక్ దుబ్బాక సంతోష్, గ్రామ నాయకుడు కడారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాల ద్వారా పేదలకు ఇల్లు అందడం గొప్ప విషయమని, ఇందిరమ్మ పథకం నిజంగా అర్హులకు ఆశ్రయం కల్పిస్తోందని తెలిపారు. అలాగే గృహప్రవేశ కార్యక్రమాన్ని గ్రామస్థుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని, లబ్ధిదారుడికి శుభాకాంక్షలు తెలియజేయాలని ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. ఈ గృహప్రవేశం గ్రామంలో ఒక ప్రత్యేక సందర్భంగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.



## అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం



**రామారెడ్డి మార్చ్ 30 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రంలోని జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా కన్నుల విందుగా జరిపించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్ శివపార్వతుల కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది. తదుపరి స్వామివారిని ఎదుర్కోలు చేసి, పల్లకి సేవలో ఘనంగా కళ్యాణం కు ఉత్సవ మూర్తులను శాస్త్రోత్తంగా వేద పండితుల మంత్రోచ్చారణతో ఘనంగా సుమారు 100 మంది జంటలతో శివపార్వతుల కన్య కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అనేది లోక కళ్యాణం కోసం జరిగిన అత్యంత పవిత్రమైన ఘట్టం. ఈ వేడుకను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. పురాణ నేపథ్యంతారకాసురుడు అనే రాక్షసుడిని అంతం చేసే శక్తి కేవలం శివపార్వతుల సంతానానికి మాత్రమే ఉంటుందని



దేవతలు గ్రహిస్తారు. లోక రక్షణ కోసం, దక్ష యజ్ఞం తర్వాత వైరాగ్యంలో ఉన్న పరమశివుడిని, హిమవంతుడి పుత్రికగా జన్మించిన పార్వతీ దేవి తన తపస్సుతో మెప్పించి, వివాహానికి ఒప్పిస్తుంది. ఈ వివాహానికి హిమవంతుని రాజధాని వేదికగా మారుతుంది. బ్రహ్మ దేవుడు పురోహితుడిగా, విష్ణుమూర్తి పార్వతీ దేవికి సోదరుడిగా ఉండి కన్యాదానం చేస్తారు. శివుడు చంద్రశేఖరుడిగా, పార్వతీ దేవి సర్వాభరణ భూషితయై పెళ్లిపీటలపై కూర్చుంటారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు రంగు రవీందర్ గౌడ్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కుశనుల రమేష్, సెక్రెటరీ రాజేందర్, కోశాధికారి సౌడం నవీన్, గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ నవీన్,సుంకోజి గంగాధర్,బాలేష్,మధుసూదన్, కాసర్ల స్వామి,మహిపాల్,ఎర్రోళ్ల రాజు, ఇతర సభ్యుల తో పాటు పాలకవర్గ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, అభివృద్ధి కమిటీ సభ్యులు, వేద పండితులు పురోహితులు, భారీ ఎత్తున భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్డిఓ ని మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికిన మున్సిపల్ చైర్పర్సన్

**కామారెడ్డి ప్రతినిధి మార్చి 30. (ప్రజాజ్యోతి)**
మున్సిపాల్ కమీషనర్ పదవి బాధ్యలపై నూతనంగా వచ్చినటువంటి ఆర్డిఓ గీరి ని మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికిన మున్సిపాల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో మేనేజర్ రషీద్, ఏ ఈ వేణు,భాగ్యలక్ష్మి,బంగారు దేవదాస్ పాల్గొన్నారు.

## మండల సమైక్య సమావేశం విజయవంతం



**సదాశివనగర్, మార్చి 30 (ప్రజాజ్యోతి)**
సదాశివనగర్ మండలంలోని స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన బ్యాంకు లింకేజీ రుణాల లక్ష్యాన్ని 100% బ్యాంకు రుణాలు శ్రీనిధి రుణాలు లక్ష్యాన్ని చేరుకున్నందు కు మండల సమైక్య సమావేశం నిర్వహించడం జరిగిందని ఏ.పి.ఎం ప్రసాద్. సూచించారు.మండల సమైక్య ఏ.పీ.ఎం ప్రసాద్. మాట్లాడుతూ సెర్ప్ లో భాగంగా ఫార్మ్, నాన్న ఫార్మ్ రికవరీలు పూర్తిస్థాయిలో చేయాలని సూచించారు. పూర్తిస్థాయిలో ఫార్మా నాన్ ఫార్మ్ రికవరీలు చేయాలని సభ్యులు తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బలం భాయ్. సీసీలు మండల సమైక్య ఉద్యోగులు పాల్గొనడం జరిగిం

## దూపల్లి లో మహాజన సభ.



**రెంజల్, మార్చ్ 30(ప్రజాజ్యోతి ):**
రెంజల్ మండలంలోని దూపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం రోజున మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిబ్బంది జమ,ఖర్చులను చదివి వినిపించారు. రైతులు సొసైటీ ద్వారా తీసుకున్నటువంటి అప్పులను సకాలంలో చెల్లించాలని రైతులకు తెలియజేసారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సొసైటీ సిబ్బంది అన్ని విధాల ఏర్పాట్లు చేసుకోవాలని రైతులు సొసైటీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమం లో స్పెషల్ ఆఫీసర్ అశోక్ కుమార్,తాజా మాజీ చైర్మన్ భూమారెడ్డి,మాజీ సర్పంచ్ సాయిరెడ్డి, గ్రామస్తులు బాబన్న,లింగన్న యాదవ్, గోపాల్ రెడ్డి, గంగా రెడ్డి, సాయిలు, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలపై మండల స్థాయి సమావేశం నేడు ఎంపీడీవో ఆఫీసులో

**నిజామాబాద్ రూరల్: మార్చి, 30 (ప్రజా జ్యోతి)**
సిరికొండ మండలంలో ఏప్రిల్ 2న నిర్వహించనున్న గ్రామ సభల నిర్వహణపై నేడు మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించనున్నారు. పత్యేక అధికారి నాగోవరావు ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10:30 గంటలకు సమావేశం జరగనుంది. సంబంధిత మండల స్థాయి అధికారులు సకాలంలో హాజరుకావాలని ఎంపీడీవో కే.ఆర్. మనోహర్ రెడ్డి తెలిపారు.



# ఆర్మూర్ మున్సిపల్ లో తైబజార్ వేలం రద్దు

### తైబజార్ రద్దు వెనక ఎవరి హస్తం ?
### మున్సిపల్ కు వచ్చే ఆదాయాన్ని ఆపేశారు
### స్ట్రీట్ వేండర్స్ యాక్ట్. 2014 ఉందిగా




ఆర్మూర్ మార్చి 30 ప్రజాజ్యోతి

ఆర్మూర్ మున్సిపల్ నూతనంగా ఎన్నికైన పాలకవర్గం ఈరోజు సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేసుకొనిపలుఅంశాలు తీసుకోని అధికారికంగా 50 అంశాలను ప్రతిపదించి ఆమోదించారు.అంతవరకు ఓకే వాటితో పాటు ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. అది ఆర్మూర్ గ్రామపంచాయతీ నుండి మొదలుకొని మున్సిపాలిటీ గా మార్పు పొందిన తరువాత ప్రతి సవత్సరం టెండర్ వేసి నిర్ణయం చేసే మున్సిపాలిటీ కీ ఆదాయం సమాకూర్చే తై బజార్ వేలం పాటను సర్వ సభ్య సమావేశం లో ఏప్రిల్ 1 తేదీ నుండి ఆర్మూర్ లో చిరు వ్యాపారులు రైతులు ఎవరుకూడా తై బజార్ చెల్లించ వద్దు అని కౌన్సిల్ సమావేశం లో తీర్మాణం చేసుకొని అనంతరం మీడియా కు తెలిపారు.

**2025-2026 సవత్సరం30లక్షల ఆదాయం**

గత సవత్సరం 30 లక్షలు మున్సిపాలిటీ కీ ఆదాయం సమాకూర్చిన తై బజార్ ఈసారి ఎందుకు రద్దు చేసారు. అనే అనుమానాలు అయితే ఆర్మూర్ లో వ్యక్తమావుతున్నాయి మున్సిపల్ సిబ్బంది మొన్న తై బజార్ వేలంపాట అధికారికంగా ప్రకటన చేసి సమావేశం ఏర్పాటు చేసి 5లక్షల డిడి లు కట్టినవారు. పాట పడాలి అని నియమాలు నిబంధనలు చెప్పి వేలం ప్రారంభం అయ్యే సమయానికి ఒక ఫోన్ కాల్ రాగానే అక్కడ వేలం పాటలో ఉన్న అధికారులు తైబజార్ వేలం పాట రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. మళ్ళీ ఎప్పుడు పెట్టగలమో తేదీ చెప్తం అని ముగించారు. తీరా ఈరోజు ఏకంగా తైబజార్ నే రద్దు చేసాం అని కౌన్సిల్ 36 సభ్యులు తో తీర్మాణం చేశామని పత్రికలకు మున్సిపల్ ఛైర్మెన్ గోనె లహరి రఘు, ఆమెతో పాటు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ లు మీడియా కు తెలిపారు. దీని వెనక బలమైన కారణం ఏదైనా ఉందా? ఇ నిర్ణయం మాత్రం రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పని అని వైస్ ఛైర్మెన్ కాటిపల్లి వెంకట్ రెడ్డి అన్నారు.

## రేకులపల్లి లో వరుస దొంగతనాలు కంటిమీద కునుకు లేదని గస్తీ దళాలు ఏర్పాటు



**ధర్పల్లి:మార్చ్/ (30 ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం రేకులపల్లి గ్రామంలో గస్తీ దళాలు ఏర్పాటు చేశారు వారి గ్రామాన్ని దొంగల భారీ న పడకుండా చూసుకోవడానికి గస్తీ దళలు ఏర్పాటు చేసినట్టు వీడీసీ సభ్యులు తెలిపారు. ఊరంతా ఏకమై కులానికొక్కరుగా ప్రతి ఒక్కరు వచ్చిఈ గస్తీ దళం ఏర్పాటు చేసుకోనీ గ్రామాన్ని దొంగల బారిన పడకుండా ఉండటానికి రాత్రి 10 గంటల నుంచి ఉదయం 4 గంటల వరకు గ్రామ వీధుల్లో 20 మంది గ్రూపులుగా ఏర్పడి ఆ గ్రామ వీధుల్లో తిరుగుతూ వారి ఇండ్లకు వారే రక్షణ దారులుగా నిలుస్తూతున్నారు ఈ సమయంలో ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు కనిపిస్తే చర్యలు తప్పవని వారిపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు

# ప్రజావాణిలో 17 ఫిర్యాదులు స్వీకరణ

### సమస్యల పరిష్కారానికి కమిషనర్ సూచనలు

**నిజామాబాద్ రూరల్: మార్చి, 30 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య పాల్గొని ప్రజల 17 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను కమిషనర్ స్వయంగా విని, వాటిని చట్టప్రకారం పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. అందిన అర్జీలపై తక్షణ స్పందన కల్పించేందుకు సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, సీఐలతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యల స్థితిగతులను తెలుసుకొని, పరిష్కారానికి దిశానిర్దేశం చేశారు.

ప్రజలు ఎలాంటి భయం లేకుండా, మధ్యవర్తులు లేకుండా నేరుగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని కమిషనర్ సూచించారు. ప్రతి ఒక్కరి సమస్యను చట్టపరంగా పరిష్కరించడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు మరింత చేరువగా ఉండుతూ శాంతి భద్రతలను కాపాడేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తూ




ప్రజల ఫిర్యాదులను నేరుగా స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ పేర్కొన్నారు.

## హెచ్ ఐ వీ / ఎయిడ్స్ పై అవగాహన సదస్సు నిర్వహణ

**నిజామాబాద్ రూరల్: మార్చి, 30 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ విశ్వవిద్యాలయం రెడ్ రిబ్బన్ క్లబ్ మరియు నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) సెల్ ఆధ్వర్యంలో సోమవారం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ ఢ మేనేజ్‌మెంట్ సెమినార్ హాల్‌లో హెచ్ ఐ వీ / ఎయిడ్స్ నివారణపై జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ సదస్సుకు ముఖ్యవక్తగా హాజరైన డా. మురళీ కృష్ణ చౌదరపు (ఇన్‌చార్జ్ హెచ్ ఓ డీ, ఫార్మకాలజీ విభాగం) మాట్లాడుతూ హెచ్ ఐ వీ వ్యాధి వ్యాప్తి మార్గాలు, నివారణ చర్యలు, అపోహలు, స్టిగ్మా నిర్మూలనపై వివరించారు. హెచ్ ఐ వీ రోగనిరోధక శక్తిని తగ్గించి, చికిత్స లేకపోతే ఎయిడ్స్‌గా మారుతుందని తెలిపారు. అసురక్షిత లైంగిక సంబంధాలు, ఇన్ఫెక్టెడ్ రక్తం, సూదులు పంచుకోవడం, తల్లి నుండి శిశువుకు వ్యాప్తి జరుగుతుందని వివరించారు.

సురక్షిత లైంగిక చర్యలు, కండోమ్ వినియోగం, సురక్షిత రక్త వినియోగం వంటి జాగ్రత్తలు పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. అలాగే ప్రీఈపీ వంటి నివారణ విధానాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఐసీటీసీ కేంద్రాల ద్వారా ఉచిత హెచ్ ఐ వీ పరీక్షలు మరియు ఏఆర్టీ చికిత్స అందుబాటులో ఉన్నాయని, భయపడకుండా సమయానికి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

జిల్లా మెడికల్ ఢ హెల్త్ ఆఫీస్‌కు చెందిన జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ సుధాకర్ చల్లా మాట్లాడుతూ, మార్చి 20, 2026 నాటికి నిజామాబాద్ జిల్లాలో 5,201 మంది హెచ్ ఐ వీ బాధితులు ఏఆర్టీ చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఇతర జిల్లాల నుండి 1,061 మంది సేవలు పొందుతున్నారని చెప్పారు. స్నేహా సొసైటీ ద్వారా 67 హాట్‌స్పాట్లలో 8,787 మంది హై-రిస్క్ వ్యక్తులకు స్క్రీనింగ్, మెడికల్ చెకప్‌లు, కండోమ్ పంపిణీ జరుగుతున్నట్లు వివరించారు. దిచ్‌పల్లి మానవతా సదన్‌లో హెచ్ ఐ వీ ప్రభావిత పిల్లలకు విద్య, ఆహారం, వైద్య సేవలు అందిస్తున్నారని, "విజేత" కోఆపరేటివ్ సొసైటీ (1,150 సభ్యులు) ద్వారా చికిత్సలో క్రమశిక్షణ, ప్రభుత్వ పథకాల వినియోగం, స్టిగ్మా తగ్గింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య కె. అపర్ణ, కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి. రాంబాబు, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, వాలంటీర్లు, జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాసరచన, పోస్టర్ మేకింగ్ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.




## ప్రేరణ - 2026 కామర్స్ ఫెస్ట్‌కు సిద్ధమైన తెలంగాణ యూనివర్సిటీ

**నిజామాబాద్ రూరల్: మార్చి, 30 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ కామర్స్ అసోసియేషన్ ( టి సి ఏ ) మరియు తెలంగాణ యూనివర్సిటీ వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో "ప్రేరణ -- 2026 ఇంటర్ కాలేజియేట్ కామర్స్ ఫెస్ట్"ను ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ ఫెస్ట్‌లో భాగంగా తెలంగాణ యూనివర్సిటీ స్థాయి పోటీలు నిర్వహించబడనున్నాయి. యూనివర్సిటీ పరిధిలోని అన్ని అనుబంధ కళాశాలల బి.కాం విద్యార్థులు ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని ఆహ్వానించారు.

ఏప్రిల్ 2న నిర్వహణ

ఈ విశ్వవిద్యాలయ స్థాయి పోటీలు ఏప్రిల్ 2, 2026న నిజామాబాద్‌లోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్, తెలంగాణ యూనివర్సిటీలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు మంచి వేదిక

కార్యక్రమ సమన్వయకర్త ప్రొఫెసర్ జి. రాంబాబు మాట్లాడుతూ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ ఫెస్ట్ ద్వారా కమ్యూనికేషన్ నైపుణ్యాలు, విశ్లేషణాత్మక ఆలోచన, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.

నమోదుకు చివరి తేదీ

పాల్గొనదలచిన విద్యార్థుల నమోదు జాబితాను సంబంధిత కళాశాలలు మార్చి 31, 2026లోపు బఏశీఎఎవజ్ఞఏస్త్రమిఖఅశ్రీ.ఏశీఏ కు పంపాలని నిర్వాహకులు సూచించారు.

వివిధ పోటీలు

ఈ ఫెస్ట్‌లో వ్యాసరచన, బిజినెస్ క్విజ్, చైనీస్ విస్పర్, రీల్ టు రియల్, యాడ్-మ్యాడ్ షో, జస్ట్ ఎ మినిట్, జుగాడ్ జీనియస్ (బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్), గ్రూప్ సాంగ్, గ్రూప్ డాన్స్ వంటి విభిన్న పోటీలు నిర్వహించనున్నారు.

రాష్ట్ర స్థాయికి అవకాశం

విశ్వవిద్యాలయ స్థాయిలో ఎంపికైన టాప్ 2 జట్లు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించి, సికింద్రాబాద్‌లోని అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్‌లో జరిగే పోటీలలో పాల్గొనే అవకాశాన్ని పొందనున్నాయి.

